క్లుప్తంగా

చిక్కడపల్లి ఎస్‌ఐగా మౌనిక



చిక్కడపల్లి: చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా ఎల్.మౌనిక నియమితుల య్యారు. 2020వ బ్యాచ్‌కు చెందిన ఆమె ఎస్‌ఆర్‌నగర్ నుంచి బది లీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

గజలక్ష్మిగా శారదాంబ

నల్లకుంట: శరన్నవరాత్రోత్సవాలను పురస్క రించుకొని నల్లకుంట శంకరమఠం భక్తులతో పోటెత్తుతోంది. మహోత్సవాల్లో ఏడో రోజైన శనివారం స్వర్ణకచిత గజలక్ష్మి అలంకరణలో శారదాంబ భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం గీతా గణేశన్ యూసీపీఏ విద్యా ర్థులు ప్రదర్శించిన నృత్యాంజలి భక్తులను అల రించింది.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

నల్లకుంట: న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారాం జనేయ సరస్వతి ఆలయం జ్ఞాన సరస్వతి దేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగు తున్నాయి. మహోత్సవాల్లో ఆదివారం సరస్వతి మాత వైష్ణవి దేవి అలంకరణలో దర్శ నమిచ్చింది. ఉదయం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో చండీ హోమం నిర్వహించారు.

వైభవంగా చండీ హోమం

ముషీరాబాద్: ముషీరాబాద్ మహాకాళీ ఆల యంలో శనివారం చండీహోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎయిర్ టెల్ రాజు, దేవాదాయ శాఖ ఈవో జ్యోతిల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు జి.రాజు, పూసగోరక్‌నాథ్, రూపశ్రీ పాల్గొన్నారు.

అమ్మవారికి అంజన్‌కుమార్ యాదవ్ పూజలు



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అచ్చయ్యనగర్ బృందావన్ కాలనలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో ముషీ రాబాద్ బి-బ్లాక్ అధ్యక్షులు కె.అంజియాదవ్, కోనేరు పవన్‌కుమార్, హరప్రీత్‌సింగ్, శ్రీని వాస్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'నాగేష్‌ముదిరాజ్‌ను సస్పెండ్ చేయాలి'

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోవ ర్టుగా వ్యవహరిస్తున్నన్న టీ పీసీసీ ప్రధాన కార్య దర్శి ఎం.నాగేష్‌ముదిరాజ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముషీరాబాద్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగపాక వెం కట్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. శనివారం గోల్కొండ చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రతి ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయకుండా ఇతర పార్టీల అభ్యర్థులకు పరోక్షం గా సహకరిస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధి ష్టానం ఆయనను గౌరవించి ఓబీసీ హైదరాబాద్ జిల్లా చైర్మన్, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవులు ఇచ్చి గౌరవించిన ఆయనకు తృపి లేద న్నారు. ముషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ గెలుపును ఏవరు ఆవ లేరని వెంకట్ పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకుడు

నల్లకుంట: బీజేపీ నల్లకుంట డివిజన్ అధ్య క్షుడు రమణానాయుడు తన అనుచరులతో కలిసి శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కాలేరు వారికి గులాబీ కం డువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లా డారు. ముఖ్య మంత్రి కేసీఆర్ సూచనలు, మం త్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో తాను చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్న పలువురు బీజేపీ నేతలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ నల్లకుంట డివిజన్ అధ్య క్షుడు మేడి ప్రసాద్, భాస్కర్ గౌడ్, బషీరుద్దీన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

చిక్కడపల్లి: దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ అమలు కాని సంక్షేమపథకాలను అర్హులకు అందజే స్తున్న ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేర్కొన్నారు. శనివారం గాంధీ నగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ప్రయివేట్ ఎలక్ట్రీషియన్, భవన కార్మికసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్లు భవన నిర్మాణ కార్మికులు 100 మంది ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ముషీ రాబాద్ ఎలక్షన్ ఇన్‌చార్జ్, సీనియర్ నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట్‌లో బీజేపీకి కాలం చెల్లు

- ఆ పార్టీని బ్రహ్మదేవుడూ కాపాడలేడు
- కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయీ ఖర్చు చేయలేదు
- 40 ఏళ్లుగా బీజేపీని నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచిన కిషన్‌రెడ్డి
- ఓటమి భయంతోనే బరిలో నిలిచేందుకు సాహసించడం లేదు
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



విలేకరుల సమావేశంలో పార్టీ నేతలతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

జంగ్ తెలంగాణ 2023

అంబర్‌పేట్: దమ్ముంటే బీజేపీ సీని యర్ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి చేరకుండా కాపాడుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. అంబర్‌పేటలో బీజేపీ పార్టీకి త్వరలో మంచి సినిమా చూపిస్తానని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలుగా బీజేపీకి సేవలందించిన నేతలకు ఆ పార్టీ ఒరగబెట్టింది ఏమీలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం శివంరోడ్‌లోని ఓ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పార్టీలో చేరిన అంబర్‌పేట శంకర్, కార్పొరేటర్ విజ యకుమార్‌గౌడ్, పార్టీ డివిజన్ అధ్యక్షులతో కలిసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో అంబర్‌పేట్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మూడు దఫాలుగా అంబర్ పేటకు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం కేంద్రమంత్రిగా నాలుగేళ్లుగా వ్యవహరించి అంబర్‌పేట అభివృద్ధిని విస్మరించారని ఆయన విమర్శించారు. ఎంపీ ఎన్ని కల్లో కిషన్‌రెడ్డికి అంబర్‌పేట నియోజకవర్గ ప్రజలు 40 వేల మెజార్టీ ఇస్తే ఒక్క రూపాయి కూడా అంబ ర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎంపీ నిధుల నుంచి కేటాయించలేదని ఎమ్మెల్య ఆరోపిం చారు. బీజేపీ నేతలను తాము డబ్బు ఇచ్చి పార్టీ లోకి చేర్చుకుంటున్నామనే బీజేపీ నేతలకు ఇటీవల కృష్ణాయా దవ్ బీఆర్‌ఎస్ నుంచి బీజేపీ లోకి చేరిన అతనికి మీరు ఎంత ఇచ్చారని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

ప్రత్యేక అభివృద్ధి...

నియోజకవర్గం అభివృద్ధిపై సీఎం కేసీఆర్, కేటీఆర్ ప్రత్యేక సహ కారంతో కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే చెప్పారు. రూ. 730 కోట్ల జీఎ చ్ఎంసీ నిధులతో 784 అభివృద్ధి పనులు పూర్తి చేశ మన్నారు. రూ. 56 కోట్ల జలమండలి నిధులతో 456 పనులు జరిగాయన్నారు. రూ. 60 కోట్ల ఎస్ఎ న్‌డీపీ నిధులతో 3 పెద్ద పనులు పూర్తి చేశా మన్నారు. అలాగే ప్రతినెల రూ. 4 కోట్ల ఆసరా పిం ఛన్‌లను అంబర్‌పేట్‌లో అర్హులకు ఇస్తున్నామన్నా. రూ. 20 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో పార్కుల సం దరీకరణ చేపట్టడం జరిగిందన్నారు. రూ. 52 కోట్లతో ముసారంబాగ్ బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాల కింద ప్రత్యక్షంగా అర్హులకు కోట్లాది రూపాయాలు పం పిణీ చేశామన్నారు. శవాల దహన సంస్కారాలకు సైతం డబ్బులు లేని 1200 మందికి తను సొంత ఖర్చులతో రూ. 60 లక్షలు అందించనన్నారు. 2845 అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం అందించ మన్నారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బం ధులతో అర్హులైన పేదల అభ్యున్నతికి పాటు పడ్డమ న్నారు.

హామీలు నేరవేర్చా...

గతంలో నియోజవర్గంలో మైనార్టీల కోసం శ్మశానవాటికి హామీ ఇచ్చానని దానిని నేరవేర్చానని ఎమ్మెల్యే కాలేరు పేర్కొన్నారు. సమస్యల పరిష్కా రానికి శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేశామ న్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తే అంబ ర్‌పేట శ్మశాన వాటికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. స్థానికంగా గురుకుల పాఠశాల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం లాంటివి మిగిలి పోయాయని వాటిని ఎన్నికల్లో గెలిస్తే పూర్తి చేస్తానని తెలిపారు.

అసంతృప్తులు సహజం...

'బీఆర్‌ఎస్ పార్టీలో అసంతృప్తి నేతలు ఉన్నారు. ఇది ఎక్కడైనా సహజమే. అందరికీ పదవులపై ఆశలు ఉంటాయి. సమర్థులకే పార్టీ అవకాశం ఇస్తుంది. పార్టీ నిర్ణయం మేరకే తను పనిచేస్తున్నా. అసంతృప్తుల అంశం పార్టీ అధిష్టానం చూసుకుం టుంది' అని కాలేరు వెంకటేష్ స్పష్టం చేశారు.

మైనార్టీలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్ద పీఠ వేశారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. తాము చేసిన అభివృద్ధిని చూసి భోలక్‌పూర్ ముస్లిం మైనార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. శనివారం భోలక్‌పూర్‌లో మర్కజి జమాయత్ ఉల్ అన్సర్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ముషీరాబాద్‌లో రాజకీయాలకు అతీతంగా జఠిలం గా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆధునిక రోడ్లు, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ పైప్ లైన్ల ఆధునీకరణ, కలుషిత నీటి నివారణకు సుమారు రూ. 45 కోట్లకు పైగా వెచ్చించి సమస్య లను పరిస్కరించాం అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి పనులు చేయడంతో పాటు ఎల్లవేళలా అండగా ఉం టానని హామీ ఉన్నారు. భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకులు షరీఫ్, రహీం, మున్వర్‌చాంద్, వాహెట్, కమిటీ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, ఉపాధ్యక్షులు అజీమ్ ఉద్దీన్, ప్రధాన కార్యదర్శి ఆదిల్, సంయుక్త కార్యదర్శి రహీమొద్దీన్, కోశా ధికారి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవ ర్చుకొని పేద ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. శనివారం ముషీరాబాద్‌లోని రెయిన్‌బో అనాథాశ్రమంలో ఎల్ సీఆర్ ట్రస్ట్ చైర్మన్ లింగాల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యం లో విద్యార్థినులకు నోటు పుస్తకాలు, పెన్నులు తదితర స్టేషనరీని పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లా డుతూ... రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఎల్‌సీఆర్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తు ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. బీఆర్‌ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్ ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, టెంట్‌హౌస్ శ్రీనివాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట పీటీసీలో సందడిగా బతుకమ్మ



అంబర్‌పేట పీటీసీలో బతుకమ్మ ఆడుతున్న పోలీస్ సిబ్బంది, కుటుంబసభ్యులు

అంబర్‌పేట్: బతుకమ్మ సంబరాలు సందడిగా నిర్వ హించుకున్నారు. అంబర్‌పేట పోలీస్ శిక్షణ కేంద్రం లో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించుకున్నారు. పోలీస్ మహిళ అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు బతుకమ్మ ఆడి పాడారు. వేడుకల్లో పీటీసీ ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాచిగూడ డిపోలో...

కాచిగూడ: ఆర్టీసీ కాచిగూడ డిపోలో డిపో మేనేజర్ టి.రఘు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంబ రాన్నంటాయి. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో బతుకమ్మ వేడుకలను మహిళలు పెద్ద ఎత్తున నిర్వ హించారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవ న్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొని బతుకమ్మ ఆటలు, ఆడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దశరథలక్ష్మీ, మహిళలు పాల్గొన్నారు.



కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో...



తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో బతుకమ్మ ఆడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు దశరథలక్ష్మీ



ఆర్టీసీ కాచిగూడ డిపోలో మహిళా సిబ్బంది, డిపో మేనేజర్ రఘు

భూ పంపిణీపై హామీ ఏదీ?

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో భూమి లేని 56 శాతం దళితులకు భూ పంపిణీ చేస్తామని ఏ ఒక్క రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కన్వీనర్ పి.శంకర్ విమర్శించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో తెలంగాణ దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా శంకర్ మాట్లాడుతూ... భూమి అనేది దళితులకు ఆత్మగౌరవాన్ని కల్పిస్తుందని ఆ ఆత్మగౌరవాన్ని కల్పించడానికి రాజకీయ పార్టీలు ముందుకు రాకపోవడం బాధాకరమన్నారు. పీఎం సీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, డిబిఎస్ ప్రధాన కార్యదర్శి జి.నర్సింహ్మ, సామాజిక కార్యకర్త రాం చంద్రయ్య, డీవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన తదితరులు ప్రసంగించారు.

అన్ని వర్గాలకు సముచిత స్థానం: మంత్రి తలసాని



మంత్రి తలసానిని సన్మానిస్తున్న హైదరాబాద్ బెంగాలీ సమితి సభ్యులు

కవాడిగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ఆచారాలు, సం ప్రదాయాలను గౌరవిస్తూ వాటిని సంరక్షిస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శని వారం ఎన్‌టీఆర్ స్టేడియం లో హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత పూజలో ఆయన పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మంత్రిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సమితి అధ్య క్షుడు రాజన్ రాంచౌదరి, కార్యదర్శి జయకుమార్ దత్తా, ఉత్తమ్‌కుమార్ రాథ్ పురోహిత్, శామిర్‌దత్తా తదితరులు పాల్గొన్నారు.

నాగేష్‌ముదిరాజ్‌కు బుజ్జగింపులు



నగేష్‌ముదిరాజ్‌ను బుజ్జగిస్తున్న ఏఐసీసీ పరిశీలకులు రూబీమనోహరన్

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్‌ముదిరాజ్ శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో మంతనాలు సాగించి బీఆర్‌ఎస్‌లో చేరేందుకు మొగ్గ చూపడంతో కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం స్పందించింది. శనివారం కాంగ్రెస్ పెద్దలు పార్టీ మారవద్దని విజ్ఞప్తి చేశారు. ఆయనతో ఏఐసీసీ పరిశీలకులు, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ రూబీమనోహరన్ బంజారాహిల్స్‌లోని లెమన్‌ట్రీ హోటల్‌లో నగేష్ ముదిరాజ్‌తో ప్రత్యేకంగా సమావేశమై బుజ్జగించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జునఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా మాట్లాడించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత తగిన ప్రాధాన్యత కల్పి స్తామని హామీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని నగేష్‌ముదిరాజ్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో నగేష్‌ముదిరాజ్ పునరాలోచనలో పడ్డట్లు తెలిసింది.

బీజేపీ వైపు రోహిత్‌కుమార్ చూపు!



పి.రోహిత్‌కుమార్

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం లోక్‌సత్తా పార్టీ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న పి.రోహి త్‌కుమార్ పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆయన బీజేపీలో చేరేందుకు మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తుంది. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీన గర్‌లో పుట్టి పెరిగిన రోహిత్‌కుమార్ భార్య పి.సౌజన్య నాంపల్లి 7వ మెట్రోపాలిటన్ సీనియర్ జడ్జిగా కొనసాగుతున్నారు. జయప్ర కాష్ నారాయణ లోక్‌సత్తా పార్టీ ఏర్పాటు చేసినప్పుడు ఆ పార్టీలో చేరి రాజ కీయ శిక్షణ పొందేందుకు జర్మనీకి వెళ్లివచ్చారు. 2008లో జరిగిన ఉప ఎన్ని కలు, 2009లో, 2014లో మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2009లో అత్యధికంగా 16 వేల ఓట్లను సాధించారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన రోహిత్‌కుమార్ ఉన్నత విద్యావంతుడు కావడంతో పాటు స్థానికుడు నియోజ కవర్గంపై మంచి పట్టున్న వ్యక్తి కావడంతో బీజేపీ పెద్దలు కూడా పార్టీలో చేరాలని ఆయనపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తెలుస్తుంది. అనుచరులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుం టానని తెలిపారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ముషీరాబాద్, అంబర్‌పేట్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. శనివారం ముసీరాబాద్, అంబర్‌పేట నియోజకవ ర్గాల పరిధిలో వేడుకలు వైభవంగా జరిగాయి. అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కుంకుమర్చానలు, చండీ హోమాలు వైభవంగా జరిగాయి.



దుర్గానగర్‌లో అమ్మవారి పూజాల్లో మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి



చెప్పల్‌బజార్‌లో లలిత త్రిపుర సుందరీ దేవిగా...



అంబర్‌పేట మహాకాళి ఆలయంలో మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు



బాపునగర్‌లో అన్నదానంలో బీజేపీ నేతలు



కాచిగూడలో ఏఐసీసీ నేత హనుమంతరావు



బర్కత్‌పురలో మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు



కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్...



చిక్కడపల్లి ఆంధ్రాబ్యాంక్ లేన్‌లో రాజరాజేశ్వరిదేవిగా...



దోమలగూడలో కార్పొరేటర్ రచనశ్రీ



నింబోలిఅడ్డలో బీఆర్‌ఎస్ ఇన్‌చార్జీ శిరీష ఓంప్రకాష్ యాదవ్

ఘనంగా మాతా జాగరణ్



మాతా జాగరణ్‌లో పాల్గొన్న ఆలే భాస్కర్, జమాల్‌పురి నందు తదితరులు

ముషీరాబాద్: ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌లో శనివారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని అమ్మవారి మండపం వద్ద మాతా జాగరణ(భ జన) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెగ్గూదాదా బృందం అమ్మవారి భక్తిగీతాలను ఆలపిస్తూ భజన నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, బీఆర్‌ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహ, పార్టీ సీనియర్ నాయకుడు డి.శి వముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణ, ఆర్.విశ్వం, సదానంద్‌ముదిరాజ్, వాసు, బిజ్జికనకేష్‌కుమార్, నందగిరి నర్సింహ్మా, ముషీరా బాద్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఆయుష్ తదితరులు పాల్గొన్నారు.